# పొలంబడి

# పొలం బడి

చీడపీడల నియంత్రణలకు రసాయనిక పురుగు మందుల వినియోగం నానాటికీ పెరుగుతున్నందునసాగుఖర్చు, నాసిరకం ఉత్పత్తులు పెరగటానికి దారి తీస్తున్నది. ఫలితంగా తక్కువ మార్కెట్ రేటు, తక్కువ లాభాలు వస్తున్నాయి. దీనిపై రైతులకు శిక్షణ ఇవ్వటానికి 'పొలంబడి' అనే పథకాన్ని రూపొందించటం జరిగింది.

## లక్ష్యం :

సమగ్ర పంటల సాగులో రైతులను శాస్త్రీయపరంగా నిష్ణాతుడిని చేసి ఆచరించవలసిన శాస్త్రీయ పద్ధతులను నిర్ధారించి, ప్రజ్ఞ కలుగజేయుట, ఆర్థికంగా నిర్ణయాత్మక శక్తిని పెంచుట, తక్కువ పెట్టుబడితో ఎక్కువ పంట దిగుబడి సాధించుట, ఎక్కువ లాభం పొందుట, పంట దిగుబడులను స్థిరీకరించుట, పర్యావరణమును పరిరక్షించుట, పొలంబడి ముఖ్య ఉద్దేశ్యం.

**సమగ్ర పంటల యాజమాన్యం :** సమగ్ర పోషక యాజమాన్యం + సమగ్ర సస్యరక్షణ + పంట సాగు పద్ధతులు (వ్యవసాయ యాంత్రీకరణతో సహా)

## పొలంబడి యొక్క ముఖ్య సూత్రాలు :



★ ఆరోగ్యమైన పంటలను పెంచడం
★ మిత్ర పురుగులను సంరక్షించడం
★ క్రమం తప్పకుండా పొలం (క్షేత్రం) పరిశీలించడం
★ రైతులను పంటల ఆవరణాన్ని అర్థం చేసుకొని వారి వృత్తిలో నైపుణ్యం సంపాదించడం

ఋతువుల ననుసరించి వాతావరణ పరిస్థితులను బట్టి ప్రతి పంటలో వచ్చే మార్పులను పరిశీలించుచూ విశ్లేషించుటయే పొలంబడి కార్యక్రమము. వారంలో, నిర్దేశించిన ఒక రోజున క్షేత్రపరిశీలన జరుపబడును.

| | | |
|---|---|---|
| పొలంబడి సైజు | : | 10 హెక్టార్లు |
| రైతుల సంఖ్య | : | 30 |

పొలంబడి అధ్యయనము ఒక శిక్షణ పొందే రైతు యొక్క 2 ఎకరాల విస్తీర్ణంలో చేయబడును. ఈ పొలం నందు శిక్షణ పొందువారు సాధారణ ప్రయోగాలు / ప్రమాణీకరణ ప్రయోగాలు చేస్తారు. పంటపొలంలో వ్యవసాయ జీవావరణ విశ్లేషణ చేస్తారు.

1. ఈ శిక్షణ పూర్తిగా క్షేత్రపరమైనది. రైతుల భాగస్వామ్యము వారి ఆవిష్కరణలపై ఆధారపడినది. అనగా "చేస్తూ నేర్చుకోవడం".
2. ఈ శిక్షణ రైతుకు తన సొంత క్షేత్రములో శాస్త్రబోధన ఉద్దేశించబడినది.
3. శిక్షణా ప్రణాళిక స్థానిక అవసరాలపై ఆధారపడును. రైతులే తమకు అవసరమైన, అర్థవంతమైన విషయములను నిర్ణయిస్తారు.

## పొలంబడి అభ్యసన క్షేత్రము

| సమగ్ర పంటలయాజమాన్యం | క్షేత్రనిర్ధారితకు | రైతుల పద్ధతులు |
|---|---|---|
| ½ ఎకరము | 1.00 ఎకరము | ½ ఎకరము |

పొలంబడి కార్యక్రమమును 2016-17 సం॥లో యం.ఎ.ఓలు, ఎ.ఇ.ఓలు,ఎంపిఇఓలు ఎన్నుకొనబడిన గ్రామాలందు చేయుదురు.

పొలంబడి ప్రణాళిక దానికి నిర్దేశించిన పరిమితులను అనుసరించి జరుపబడును. నిధులు, సంబంధించిన ప్రణాళిక నుండి వినియోగించవలెను. వ్యవసాయ / వ్యవసాయ విస్తరణ / బహుళ విస్తరణ అధికారులందరూ కేటగిరీ ప్రకారం పొలంబడిని నిర్వహించవలెను.

యం.ఎ.ఓ. ప్రతీ మండలములో ఒక్కొక్క సీజన్‌నందు పథకము ఏదైననూ పొలంబడి నిర్వహించును. పొలం పిలుస్తోంది కార్యక్రమమును దృష్టిలో ఉంచుకొని, వారంలో ఒకరోజు అనగా గురువారము ఈ కార్యక్రమము నిర్వహించబడును.

ఎఇఓ/ఎంపిఇఓ ప్రతీ వారములో గురువారము, ఎంఎఓ నిర్వహించునట్టి పొలంబడి కార్యక్రమమునకు తప్పనిసరిగా హాజరై, ఈ పొలంబడిలో తాను శిక్షణ పొంది, తనకు కేటాయించిన పొలంబడిని శుక్రవారం నాడు నిర్వహించవలెను.

జిల్లా జె.డి.ఎలు తమకు కేటాయించిన లక్ష్యాల ప్రకారము పొలంబడిని నిర్వహించవలెను. నిర్వహణ సమయంలో ఏదైనా సీజన్‌నందు పంటలో మార్పు చేయవలసి వచ్చినచో ఈ కార్యాలయమునకు కారణములతో సహా ఎట్టి సందేహాలు తలెత్తకుండా తెలియజేయవలెను.

వరి పొలంబడి నేరుగా విత్తే పద్ధతి / డ్రమ్ సీడర్ పద్ధతి / మాడిఫైడ్ యస్ఆర్ఐ / సెమీ మాడిఫైడ్ ఎస్ఆర్ఐలలో వీలైనచోట్ల నిర్వహించవలెను.

2017-18సం॥లో 753 పొలంబడిలు నిర్వహించుటకు ప్రతిపాదించబడినవి. వీటిలో 297 పొలంబడులు (ఎఫ్ఎఫ్ఎస్), నూనెగింజల యొక్క మిని మిషన్ (MMI) కొరకు NMOOP పథకము క్రింద నిర్వహించవలెను. దీనికై భారత ప్రభుత్వము తెలిపిన ఆచరణాత్మక మార్గదర్శకాలను అనుసరించి NMOOP నూనెగింజల కొరకై FFS కు 26,700 రూపాయల ప్రకారము మొత్తము 79.30 లక్షలు ఆర్థిక ద్రవ్యము ఏర్పాటు చేయబడినది. ఒక్కొక్క పొలంబడి నిర్వహించుటకు అనగా 29 మంది రైతులకు పంపిణీ చేయు జీవకారకాల ఖర్చుతో కలిపి మొత్తంగా ర.34,200/- అంచనా వేయబడినది. ఎన్ఎంఓపి నూనెగింజల నుండి లభించు రూ.26,700 పోగా మిగిలిన రూ. రూ.7,500 SDP (సాధారణ రాష్ట్ర పథకము) నుండి భరించవలెను. 297 పొలంబడులు నిర్వహించుటకు ఎన్ఎస్పి క్రింద రూ.22.28 లక్షలు కేటాయించడమైనది. కావున ఎన్ఎంఓపి నూనెగింజల క్రింద 79.30 లక్షలు ఎన్ఎంఓపి (జిఓఐ) క్రింద 79.30 లక్షలు మరియు యస్‌డిపి (రాష్ట్ర నిధుల) క్రింద 33 లక్షలు)

ఇవికాక కేవలము యస్‌డిపి (సాధారణ రాష్ట్ర పథకము) క్రింద 106 వరి పొలంబడులు, 217 పప్పుధాన్యాల పొలంబడులు, 58 మొక్కజొన్న పొలంబడులు మరియు 75 ప్రత్తి పొలంబడులు 155.50 లక్షల ఆర్థిక పరిమితితో నిర్వహించుటకు నిశ్చయించబడినది. కావున వేర్వేరు పంటలకై కేటాయించబడిన ద్రవ్యము 753 పొలంబడులకై 234.80 (ఎన్ఎంఓపి క్రింద 79.30 లక్షలు, యస్‌డిపి క్రింద 155.50 లక్షలు) ఈ ద్రవ్యము 2017-18 సం॥నకై కేటాయించబడినది.

2017-18 సం॥నకు పొలంబడులు కొరకై తాత్కాలిక, భౌతిక, ఆర్థిక కేటాయింపులు అనుబంధములో చూపబడినవి.

# 2017-18 సం॥ పొలంబడి కార్యక్రమం యొక్క భౌతిక మరియు ఆర్థిక అక్ష్యములు

| క్ర.సం | జిల్లా | 2017-18 | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | భౌతికం | | | | ఆర్థికం ( లక్షల స్కీమ్) | | | | ఆర్థికం ( లక్షల ఎన్ఎస్పి) | | | | మొత్తం ఆర్థికం (లక్షలలో) | | | |
| | | యూనిట్స్ | జనరల్ | ఎస్సి | ఎస్టి | మొత్తం | జనరల్ | ఎస్సి | ఎస్టి | మొత్తం | జనరల్ | ఎస్సి | ఎస్టి | మొత్తం | జనరల్ | ఎస్సి | ఎస్టి | మొత్తం |
| 1 | శ్రీకాకుళం | 40 | 32 | 6 | 2 | 40 | 3.204 | 0.534 | 0.267 | 4.005 | 5.62 | 1.14 | 0.34 | 7.10 | 8.82 | 1.68 | 0.61 | 11.10 |
| 2 | విజయనగరం | 50 | 38 | 8 | 4 | 50 | 5.874 | 0.801 | 0.534 | 7.209 | 5.52 | 1.48 | 0.67 | 7.67 | 11.40 | 2.28 | 1.20 | 14.88 |
| 3 | విశాఖపట్నం | 29 | 21 | 2 | 6 | 29 | 2.136 | 0 | 0.534 | 2.67 | 3.82 | 0.44 | 1.16 | 5.42 | 5.96 | 0.44 | 1.70 | 8.09 |
| 4 | తూర్పు గోదావరి | 31 | 23 | 6 | 2 | 31 | 0.534 | 0.267 | 0 | 0.801 | 5.03 | 1.27 | 0.53 | 6.83 | 5.56 | 1.54 | 0.53 | 7.63 |
| 5 | పశ్చిమ గోదావరి | 27 | 23 | 2 | 2 | 27 | 1.602 | 0.267 | 0 | 1.869 | 4.33 | 0.29 | 0.47 | 5.09 | 5.93 | 0.56 | 0.47 | 6.96 |
| 6 | కృష్ణా | 52 | 36 | 12 | 4 | 52 | 0.801 | 0.267 | 0.267 | 1.335 | 8.27 | 2.83 | 0.82 | 11.93 | 9.07 | 3.10 | 1.09 | 13.27 |
| 7 | గుంటూరు | 65 | 48 | 12 | 5 | 65 | 0.801 | 0.267 | 0.267 | 1.335 | 11.63 | 2.86 | 1.08 | 15.56 | 12.43 | 3.12 | 1.34 | 16.89 |
| 8 | ప్రకాశం | 61 | 45 | 13 | 3 | 61 | 3.471 | 0.267 | 0.267 | 4.005 | 8.97 | 3.10 | 0.58 | 12.65 | 12.44 | 3.37 | 0.85 | 16.66 |
| 9 | నెల్లూరు | 27 | 21 | 5 | 1 | 27 | 1.602 | 0.534 | 0 | 2.136 | 4.11 | 0.84 | 0.22 | 5.16 | 5.71 | 1.37 | 0.22 | 7.30 |
| 10 | కర్నూలు | 156 | 127 | 24 | 5 | 156 | 13.35 | 2.67 | 0.534 | 16.554 | 23.82 | 4.42 | 0.86 | 29.10 | 37.17 | 7.09 | 1.39 | 45.65 |
| 11 | అనంతపురము | 104 | 77 | 24 | 3 | 104 | 13.884 | 4.272 | 0.534 | 18.69 | 10.30 | 3.31 | 0.41 | 14.02 | 24.18 | 3.32 | 0.95 | 32.71 |
| 12 | కడప | 54 | 43 | 9 | 2 | 54 | 6.942 | 1.602 | 0.534 | 9.078 | 6.22 | 1.20 | 0.15 | 7.57 | 13.16 | 2.80 | 0.68 | 16.65 |
| 13 | చిత్తూరు | 57 | 45 | 9 | 3 | 57 | 7.209 | 1.869 | 0.534 | 9.612 | 6.55 | 1.00 | 0.37 | 7.91 | 13.76 | 2.87 | 0.90 | 17.52 |
| 14 | వ్యవసాయ సంచాలకుల వారి కార్యాలయము | | | | | | | | | | 19.48 | 0.00 | 0.00 | 19.48 | 19.48 | | | 19.48 |
| | మొత్తం | 753 | 579 | 132 | 42 | 753 | 61.41 | 13.62 | 4.27 | 79.30 | 123.65 | 24.18 | 7.66 | 155.50 | 185.06 | 33.54 | 11.94 | 234.80 |